**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల,సిద్దిపేట మంగళవారం 20 మే 2025 పేజీలు : 6 వెల : 2.00


## హైదరాబాద్ చరిత్రలోనే విషాదకరం కేటీఆర్



గుల్జార్ హౌస్ అగ్ని ప్రమాదానికి గురైన ప్రాంతంలో పర్యటించారు కేటీఆర్. బాధితులను ఓదార్చారు. ఈ సందర్భంగా మాట్లాడుత సీఎం రేవంత్ అందాల పోటీల మీద పెట్టిన శ్రద్ధ మౌలిక వసతుల కల్పనపై పెడితే బాగుంటుందని సూచించారు. అంబులెన్స్‌లో ఆక్సిజన్ సిలిండర్లు, మాస్కులు, ఫైరింజన్‌లో నీళ్లు ఉంటే గుల్జార్ హౌస్ అగ్ని ప్రమాదంలో ప్రాణనష్టం తప్పదేని అన్నారు. 125 సంవత్సరాల నుంచి చార్మినార్ దగ్గర ఉంటున్న అగర్వాల్ కుటుంబంలో 17 మంది చనిపోవడం హైదరాబాద్ చరిత్రలోనే విషాదకరమని అన్నారు.ఫైరింజన్, అంబులెన్స్‌లో కనీస సదుపాయాలు ఉంటే కొన్ని ప్రాణాలు అయితే బతికేవని బాధిత కుటుంబసభ్యులు అంటున్నారు. తమకు జరిగిన నష్టం రాబోయే రోజుల్లో ఎవరికీ జరగకూడదని వారు కోరుకుంటున్నారని తెలిపారు. అధికారులకు నిరంతరం ట్రైనింగ్ ఇవ్వాలని.. తరుచుగా మాక్ డ్రిల్స్ నిర్వహించాలన్నారు. కానీ ఇవేవి జరగలేదని.. ఇది మంచిది కాదని చెప్పారు. బాధిత కుటుంబానికి రూ. 25 లక్షల నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ తరపున కూడా ఆదుకునే ప్రయత్నం చేస్తామని తెలిపారు.

## ములుగు జిల్లా తాడ్వాయి ఘోర రోడ్డు ప్రమాదం




ములుగు జిల్లా తాడ్వాయి  ఘోర రోడ్డు ప్రమాదం.భద్రాది కొత్తగూడెం, జిల్లాలోని అశ్వాపురానికి చెందిన భక్తులు ట్రాక్టర్ లో మేడారం సమ్మక్క సారలమ్మ వన దేవతలను దర్శనం చేసుకునేందుకు ట్రాక్టర్ లో బయల్దేరారు. దర్శనం అనంతరం తిరిగి ప్రయాణమయ్యారు. మండల కేంద్రంలో తాగు నీరు కోసం రోడ్డు పక్కనే పార్కింగ్ చేశారు.ఏటూరు నాగారం నుంచి హైదరాబాద్?కు వెళ్తున్న ఇసుక లారీ వెనుక నుంచి వచ్చి వేగంగా ఢీ కొట్టింది. దీంతో ట్రాక్టర్ సుమారు 30 మీటర్ల దూరం ఎగిరి పడింది. ఈ ప్రమాదంలో ఇద్దరు భక్తులకు కాళ్లు తెగిపోగా మరో 9 మందికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న స్థానిక ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, సంఘటన స్థలానికి చేరుకొని తీవ్ర గాయాలైన క్షతగాత్రులను 108 వాహనంలో ములుగు ఆసుపత్రికి తరలించారు. స్వల్ప గాయాలైన వారిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాళ్లు విరిగిపోయిన ఇద్దరు మహిళలు మార్గమధ్యంలో మృతి చెందారు. తీవ్ర గాయాలైన వారికి ములుగు ఆసుపత్రిలో చికిత్స అందించారు.ములుగు జిల్లా తాడ్వాయి  ఘోర రోడ్డు ప్రమాదం.ములుగు జిల్లా తాడ్వాయి  ఘోర రోడ్డు ప్రమాదం.భద్రాది కొత్తగూడెం, జిల్లాలోని అశ్వాపురానికి చెందిన భక్తులు ట్రాక్టర్ లో మేడారం సమ్మక్క సారలమ్మ వన దేవతలను దర్శనం చేసుకునేందుకు ట్రాక్టర్ లో బయల్దేరారు. దర్శనం అనంతరం తిరిగి ప్రయాణమయ్యారు. మండల కేంద్రంలో తాగు నీరు కోసం రోడ్డు పక్కనే పార్కింగ్ చేశారు.ఏటూరు నాగారం నుంచి హైదరాబాద్?కు వెళ్తున్న ఇసుక లారీ వెనుక నుంచి వచ్చి వేగంగా ఢీ కొట్టింది. దీంతో ట్రాక్టర్ సుమారు 30 మీటర్ల దూరం ఎగిరి పడింది. ఈ ప్రమాదంలో ఇద్దరు భక్తులకు కాళ్లు తెగిపోగా మరో 9 మందికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న స్థానిక ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, సంఘటన స్థలానికి చేరుకొని తీవ్ర గాయాలైన క్షతగాత్రులను 108 వాహనంలో ములుగు ఆసుపత్రికి తరలించారు. స్వల్ప గాయాలైన వారిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాళ్లు విరిగిపోయిన ఇద్దరు మహిళలు మార్గమధ్యంలో మృతి చెందారు. తీవ్ర గాయాలైన వారికి ములుగు ఆసుపత్రిలో చికిత్స అందించారు.

## సరస్వతి పుష్కర స్నానాన్ని ఆచరించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ దంపతులు



సరస్వతి పుష్కర స్నానాన్ని ఆచరించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ దంపతులు.రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ పుష్కరాల ఏర్పాట్లపై లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.కేంద్రమంత్రి బండి సంజయ్ తన సతీమణి అపర్ణతో కలిసి(సోమవారం) మధ్యాహ్నం కాళేశ్వరం విచ్చేశారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఉన్నతాధికారులు కేంద్రమంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి పోలీస్ వందనాన్ని స్వీకరించారు. అనంతరం పండితుల వేద మంత్రోచ్చారణల మధ్య కేంద్రమంత్రి దంపతులు పుష్కర స్నానాన్ని ఆచరించారు. అక్కడి నుంచి నేరుగా శ్రీకాళేశ్వర ముక్తేశ్వర ఆలయాన్ని దర్శించుకున్నారు. బండి సంజయ్ దంపతులకు పూజారులు ప్రత్యేక ఆశీర్వచనం అందించారు. అంతకుముందు పుష్కరఘాట్ వద్ద, ఆ తర్వాత కాళేశ్వరస్వామి ఆలయం వద్ద మీడియాతో బండి సంజయ్ మాట్లాడారు. 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే సరస్వతి పుష్కర స్నానం చేయడం చాలా సంతోషంగా ఉందని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాళేశ్వరం సరస్వతి పుష్కరాలకు రూ.35కోట్లు మాత్రమే కేటాయించారని, ఆ నిధులు ఏ మూలకు సరిపోతాయని ప్రశ్నించారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో మహాకుంభమేళా సందర్భంగా 50 కోట్ల మంది భక్తులకు తమ ప్రభుత్వం అద్భుతమైన ఆతిథ్యం ఇచ్చిందని, కాళేశ్వరం పుష్కరాలకు విచ్చేసే 50 లక్షల మందికి రేవంత్ ప్రభుత్వం సరైన ఆతిథ్యం ఇవ్వలేకపోతోందని అసహనం వ్యక్తం చేశారు. పుష్కరాల నిర్వహణలో రేవంత్ ప్రభుత్వం విఫలమవుతోందని బండి సంజయ్ విమర్శలు చేశారు.తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఉండి ఉంటే దక్షిణాది మొత్తానికి సరస్వతి పుష్కరాలను పండుగగా నిర్వహించే వాళ్లమని అన్నారు.

## ఇందిర సౌర గిరి జల వికాసం పథకాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి




తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నాగర్ కర్నూల్ జిల్లాలో పలు అభివృద్ధి పనుల్లో పాల్గొన్నారు. అనంతరం రైతులతో మాట్లాడారు రేవంత్. ఈ సందర్భంగా పలువురు గిరిజన రైతులు వాళ్ల సమస్యలు చెప్పుకున్నారు. రైతులతో మాట్లాడుతుండగా రేవంత్ కల్గజేసుకుని లింగమ్మ అనే మహిళను పిలిచి మీకు ఏ సమస్యలున్నాయని అడిగారు రేవంత్. ఈ సందర్భంగా ఆ మహిళ తమకు ఇళ్లు ఇప్పించాలని కోరారు. అయితే ఇగో ఇండ్లు ఇచ్చే సార్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇక్కడే ఉన్నారు.అడగాల్సింది మంత్రి సీతక్కను ఇవ్వాల్సింది పొంగులేటి అని వాళ్లతో చెప్పారు. పది రోజుల్లో మీకందరికీ ఇళ్లు ఇప్పించే బాధ్యత తనదన్నారు రేవంత్. మరో ఏడాదికి మళ్లీ వస్తానని చెప్పారు రేవంత్.నాగర్?కర్నూల్? జిల్లా అమ్రాబాద్? మండలం మాచారం గ్రామంలో సౌర విద్యుత్? ద్వారా నీరందించే ఇందిర సౌర గిరి జల వికాసం పథకాన్ని రేవంత్ రెడ్డి ప్రారంభించారు. సీఎంతో పాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్? రెడ్డి, దామోదర రాజనరసింహ, ఉత్తమ్? కుమార్? రెడ్డి, శ్రీధర్? బాబు, కోమటిరెడ్డి వెంకట్?రెడ్డి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్?రావు, జూపల్లి కృష్ణారావు, సీతక్క, కొండా సురేఖ, ఎంపీ మల్లు రవితో పాటు ఉమ్మడి జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికా QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

MINISTRY OF NEW AND RENEWABLE ENERGY

సోలార్ గృహ విద్యుత్ ఉత్పత్తి రంగంలో
సరికొత్త శకం...
మన జమ్మికుంటలో...
PM-సూర్య ఘర్ మఫ్ట్ బిజిలీ యోజన

తక్కువ ఖర్చుతో సోలార్ ప్యానల్స్
ఎంపిక కోసం ఇప్పుడే సంప్రదించండి...

SOLAR HOME
కార్తికేయ సోలార్ పవర్
సిటికేబుల్ లైన్, పద్మశాలి భవన్ ప్రక్కన, పాత గ్రేన్ మార్కెట్ రోడ్, జమ్మికుంట.
సెల్ : 98499 96007 - బచ్చు తిరుపతి
సెల్ : 98496 58606 - కంకణాల సురేందర్‌రెడ్డి

ప్రధాన మంత్రి సూర్య ఘర్ ఉచిత సోలార్ విద్యుత్ ఉత్పత్తి పథకంలో భాగంగా ప్రతి ఇంటిపై 3KW యూనిట్‌ని ఇన్‌స్టాల్ చేయడం ద్వారా నెలకు 300 ఆపైన విద్యుత్ యూనిట్స్‌ని ఉత్పత్తి చేసి కేంద్ర ప్రభుత్వ వారు అందించే 78,000 రూ॥ సబ్సిడీని అందుకోవచ్చు.

ప్రాడక్ట్ వారంటీ వివరాలు :
- 25-30 సం॥ల ప్యానెల్ వారంటీ
- 7-10 సం॥ల ఇన్వర్టర్ వారంటీ మరియు
5 సంవత్సరాల సర్వీస్ వారంటీ
కావలసిన ఏరియా రూఫ్ టాప్ మీద
లేదా రేకుల షెడ్ మీద 200-250 SFT

V-GUARD | TATA POWER SOLAROOF | adani Solar | PREMIER SOLAR

3KW యూనిట్‌ని పూర్తి ప్రాజెక్ట్ ధర రూ॥ 2,10,000/-
మరియు 10,000/- రూ॥ ప్రతి కస్టమర్‌కు అదనంగా ఖర్చు అవుతుంది


1. Load Expansion Charges Rs. 1650/- per kilowatt (Expansion up to 3kilo watt by Customer)
2. Net Metering Charges Rs. 2950/-
3. TS REDCO fees Rs. 1850/-
4. Civil work cost approximately Rs. 2000/-

EMI ఆప్షన్ అందుబాటులో ఉంది
SBI | Union Bank of India | TGB

Prime Minister Surya Ghar Yojana Scheme

| S.No | Solar System Capacity | Total Project Cost (Customer To Pay Vendor) | DISCOM Feasibility Charges (Pay Online) | Govt. Subsidy (Will be credited to Customer A/C) | Effective Cost for Customer after Receiving Subsidy |
|---|---|---|---|---|---|
| 1 | 1 KW | ₹ 83,000/- | ₹ 2,950/- | ₹ 30,000/- | ₹ 55,950/- |
| 2 | 2 KW | ₹1,44,000/- | ₹ 2,950/- | ₹ 60,000/- | ₹ 86,950/- |
| 3 | 3 KW | ₹2,06,400/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 1,31,350/- |
| 4 | 4 KW | ₹2,59,600/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 1,84,550/- |
| 5 | 5 KW | ₹3,24,500/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 2,49,450/- |
| 6 | 6 KW | ₹3,89,400/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 3,14,350/- |
| 7 | 7 KW | ₹4,54,300/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 3,79,250/- |
| 8 | 8 KW | ₹5,19,200/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 4,44,150/- |
| 9 | 9 KW | ₹5,84,100/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 5,09,050/- |
| 10 | 10 KW | ₹6,49,000/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 5,73,950/- |

# సీఎంఆర్ఎఫ్ పేదలకు ఒక వరం లాంటిది



చేగుంటమే 19(మన వార్త ప్రతినిధి నరేందర్) పేదవారు సైతం కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకుంటే ఆర్థిక ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో ఐదు లక్షల రూపాయలు ఉన్న ఆరోగ్యశ్రీ 10 లక్షలకు పెంచడం జరిగిందని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు, చేగుంట మండల కేంద్రంలోని స్థానిక గెస్ట్ హౌస్ లో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 11 మంది ఇటీవల ఆసుపత్రిలో వైద్యం చేయించుకోవడంతో ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకున్నారు, 11 మంది లబ్ధిదారులకు 6లక్షల 54 వేల రూపాయలు మంజూరు కావడంతో అతి చెక్కులను నేడు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ విద్యార్థుల మీదగా పంపిణీ చేశారు, అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ఐదు లక్షల రూపాయల ఆరోగ్యశ్రీ పథకాన్ని 10 లక్షల రూపాయలకు పెంచడం జరిగిందని, పేదవారికి కార్పొరేట్ స్థాయిలో వైద్యం చేయించుకుంటే ఆర్థిక ఇబ్బందులు కలగకూడదని ఉద్దేశంతో ఆరోగ్యశ్రీ 10 లక్షల పెంచడం జరిగిందని తెలిపారు, ముఖ్యమంత్రి సహాయ నిధి కూడా పేదలకు ఒక వరం లాంటిదని ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని బిల్లులన్నీ జత చేసి దుబ్బాక నియోజకవర్గం లోని క్యాంప్ కార్యాలయంలో అందించాలని ఆయన సూచించారు ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నవీన్ కుమార్, వెంగల్ రావు, పరంజ్యోతి, స్టాలిన్ నర్సింలు, ఆంజనేయులు, సాయి కుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డులో వరి ధాన్యాన్ని పరిశీలించిన వంటేరు ప్రతాప్ రెడ్డి



**గజ్వేల్ మే 19, (మన వార్త ప్రతినిధి జీ మురళి)** గజ్వేల్ లోని మార్కెట్ యార్డులో వరి ధాన్యాన్ని పరిశీలించిన గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డిఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గం లో రోడ్ల వెంబడి కొన్ని వేల క్వింటాళ్ల వరి ధాన్యం రోడ్లమీద ఉందని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం వారి ధాన్యం కొనడంలో విఫలమైందని తెలిపారు మార్కెట్ యార్డులలో రోడ్ల వెంబడి ఎక్కడ చూసినా వరి ధాన్యమే కనిపిస్తుందని కనీసం కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకుండా వరి ధాన్యాన్ని కొనడంలో లారీలను బార్దాన్ని సమకూర్చడంలో విఫలమైందని మండిపడ్డారు అకాల వర్షాలతో వరి ధాన్యం కొన్ని చోట్ల తడిసిపోవడం వలన రైతులు లబోదిబోమంటున్న వరి ధాన్యం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కొనడం లేదని మండిపడ్డారు వరి ధాన్యం మ్యాచూర్ వచ్చి కొనే పరిస్థితిలో ఉన్న కానీ కాంగ్రెస్ ప్రభుత్వం బార్దాన్లేదని లారీలు లేవని వారి ధాన్యం కొనకుండా దళారులకు అమ్ముకునే విధంగా వెసులుబాటును కల్పిస్తుందని మండిపడ్డారు వరి ధాన్యం కొనవలన కాంగ్రెస్ ప్రభుత్వం రైతాన్యానికి చాలా ఇబ్బందులకు గురి చేస్తుందని మండిపడ్డారు దళారులు రైతుల యొక్క నడ్డిని విడుస్తూ కొనుగోలు చేస్తున్నారని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని కూడా కొంటున్నామని చెప్పడం విడ్డూరమని తెలిపారు మళ్లీ విత్తనాలు వేసుకునే సీజన్ వచ్చినా కానీ కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని తెలిపారు ఇప్పటివరకు వరి ధాన్యం కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు రోడ్లమీద వరి ధాన్యం ఉండడంతో నియోజకవర్గంలో అక్కడక్కడ బైక్ ఆక్సిడెంట్ ల వలన చనిపోయారని తెలిపారు ప్రభుత్వం ఇప్పటికైనా రైతుల పట్ల దయ చూపి తొందరగా వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని వంటేరు ప్రతాప్ రెడ్డి డిమాండ్ చేశారు రైతులు వారి ధన నింపుకునేందుకు సరిపోయేంత భార్దాన్ని సమకూర్చాలని తెలిపారు.సన్న వడ్లకు వెంటనే బోనస్ ఇవ్వాలని రైతులు పెట్టిన ధాన్యానికి వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలని జమ చేయడంలో జాప్యం చేయకూడదని వంటేరు ప్రతాప్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు కార్యక్రమంలో కౌన్సిలర్లు గుంటుకు రాజు మరికంటి కనకయ్య మల్లేశం ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## గజ్వేల్ లో ఘనంగా హనుమాన్ మండల పూజ



–హనుమాన్ స్వాములకు మహా ప్రసాదం అందజేత...

**గజ్వేల్ మే 19 (మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామానికి చెందిన బోయిని రామచంద్రం, లతా దంపతులు, సోమవారం గజ్వేల్ లో హనుమాన్ స్వామి ఆధ్వర్యంలో హనుమాన్ మండల పూజ నిర్వహించి రుద్రాభిషేకం, విశేష పూజ కార్యక్రమాలు నిర్వహించి, హనుమాన్ స్వాములకు మహా అన్న ప్రసాదం అందజేశారు ఈ సందర్భంగా పురోహితులు మాట్లాడుతూ హనుమాన్ స్వామి కరుణాకటాక్షాలతో అందరూ బాగుండాలని హనుమాన్ మాల ధారణ శ్రేష్టమని హనుమాన్ మాలధారణ వల్ల కోరిన కోరికలు నెరవేరుతాయని ఆయురారోగ్యాలు సుఖసంతోషాలు అష్టైశ్వర్యాలు కలుగుతాయని అన్నారు, బోయిని రామచంద్రం, లతా దంపతులు మండల పూజా కార్యక్రమం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించి హనుమాన్ స్వాములకు తీర్థ ప్రసాదాలు మహా అన్నప్రసాదం అందజేయడం అభినందనీయమని ప్రతి ఒక్కరు దైవభక్తి కలిగి ఉండాలని దైవ నామస్మరణ తోనే మానవ జీవితానికి ముక్తి కలుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో బోయిని లింగం, సత్తమ్మ, బోయిని భూపాల్ కవిత,అక్షయ, పూజ, లక్ష్మి, చందు, నివేష్, , శ్రీను, శ్యామల, ఎల్లం, మంగ, ప్రసాద్, చిట్టి, ప్రశాంత్,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40,వ వర్ధంతి. ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది



–పండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది..

**వేములవాడ , మే 19 (మన వార్త ప్రతినిధి నందు రావు)** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండల కేంద్రంలో జాతీయ సిపిఎం పార్టీ వ్యవస్థాపక నిర్మాత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహించడం జరిగింది. తదనంతరం సిపిఎం జెండా ఎగరవేయడం జరిగింది.కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య గొప్ప అభ్యున్నతవాది, మానవత విలువల కూడిన ఆదర్శవాది. తెలంగాణ సాయుధ రైతాంగపోరాటంలో కీలక పాత్ర పోషించిన వ్యక్తి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య . తన పూర్తి జీవితకాలం పేద, అట్టడుగు, దళిత బడుగు వర్గాలకై జీవితం అంకితం చేసి, రాజకీయపరంగా తన వ్యక్తిగత దాంపత్య జీవితంలో పిల్లలు పుడితే పేద ప్రజలకు ఎక్కడ దూరం అవుతాను అనుకొని తన శ్రీమతిని ఒప్పించి మనకు పిల్లలు వద్దని ఈ దేశంలో ఉన్న అణగారిన వర్గాల పిల్లలే మన పిల్లలు అని భావించిన గొప్ప ఆదర్శమూర్తి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య, తల్లిదండ్రుల నుంచి తనకు వారసత్వం కింద వచ్చిన వందఎకరాల భూమిని పేదలకు పంచిన మహోన్నత వ్యక్తి. అలాగే రాజకీయాల్లో అత్యున్నత విలువలుగాంచిన మహోన్నత నేత, ఆ రోజుల్లో పార్లమెంట్ మెంబర్ గా , ఎమ్మెల్యేగా,కొనసాగిన సమయంలో ప్రజల సమస్యలే ధ్యేయంగా నిరాడంబరంగా సైకిల్ మీదనే అసెంబ్లీకి,పార్లమెంటుకు వెళ్లిన గొప్ప ఆదర్శమూర్తి సుందరయ్య . కానీ నేటి రాజకీయాల్లో డబ్బు, అధికార దర్పణం చూసుకొని ప్రజలను పీడిస్తున్న నేటి రాజకీయ వ్యవస్థలో, మరి అటువంటి వ్యక్తి ఈరోజు రాజకీయాల్లో లేకపోవడం చాలా దురదృష్టకరం. మరి నేటి యువత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలకు అనుకూలంగా యువత కమ్యూనిజం వైపు అడుగులు వేయాలని ఈ సందర్భంగా పిలుపు ఇస్తూ మండల కేంద్రంలో కామ్రేడ్ సుందరయ్య కి,ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు రామంచా అశోక్, మరియు కార్మిక సోదరులు రాజనర్సు, పెగ్గర్ల శంకర్, పొత్తూరు నరసయ్య, అంజయ్య, జగన్, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిక్కిరిసిన వేములవాడ రాజన్న ఆలయం



**వేములవాడ , మే 19 (మన వార్త ప్రతినిధి నందు రావు)** రాజన్న ఆలయంలో సోమవారం భక్తుల సందడి నెలకొంది. భక్తులు ఉదయాన్నే ధర్మగుండంలో పుణ్యస్నానాలు ఆచరించి కోడె మొక్కులు చెల్లించుకొని స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు. సోమవారం 10:55 ఉదయం వరకు సుమారుగా 30 వేల 456 భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు ప్రకటనలో తెలిపారు. సమ్మర్ హాలిడేస్ నేపథ్యంలో అధిక సంఖ్యలో భక్తులు వస్తున్నారు.

## ఘనంగా కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి



**మల్కాజ్గిరి జిల్లా మే 19 మన వార్త ప్రతినిధి** అంతోని :మల్కాజిగిరి జిల్లా మౌలాలి డివిజన్ లోని పిల్లి నర్సింహా రావు నగర్ కాలనీ సీపీఎం శాఖ ఆధ్వర్యంలో దేశ మహానేత,కమ్యూనిస్టు ఉద్యమ స్ఫూర్తి ప్రదాత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మల్కాజిగిరి మండల కమిటీ సభ్యురాలు పి.మంగ ముఖ్య అతిథిగా హాజరై ఆమె మాట్లాడుతూ, "ప్రస్తుత సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితుల్లో భారతదేశానికి కమ్యూనిస్టు భావజాలం అవసరం మరింత పెరిగిందని'' తెలిపారు. ఆవె అభిప్రాయపడుతూ, "ప్రజల మధ్య కమ్యూనిస్టు పార్టీకి ఏర్పడుతున్న గ్యాప్ కారణంగా,ముఖ్యంగా యువత ఈ ఉద్యమానికి దూరంగా మారుతున్నారని" ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిని మార్చడం కోసం ప్రతి కార్యకర్త ప్రజల మధ్యకి వెళ్లి కమ్యూనిస్టు సిద్ధాంతాలను వివరించాల్సిన అవసరం ఉందన్నారు.సభలో కాలనీ కార్యకర్తలు,యువత, సీపీఎం సభ్యులు.రాజలక్ష్మి, అనూష,అనిత,షాహిద్, నరసమ్మ,లక్ష్మి,రజిత, రమేష్,కామ్రేడ్ సుందరయ్య గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఆయన జీవిత విశేషాలను స్మరించుకుంటూ, ఆయన్ను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ప్రతిజ్ఞ చేశారు.

## పెద్ద హనుమాన్ జయంతి వేడుకలకు ముస్తాబైన కొండగట్టు



**మల్యాల. మే 19(మన వార్త ప్రతినిధి)** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయం పెద్ద హనుమాన్ జయంతి వేడుకలకు ముస్తాబవుతోంది. ఈనెల 20 నుండి 22 వరకు జరిగే ఈ ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. రేపటి నుండి వేడుకలు ప్రారంభం కానున్న నేపథ్యంలో అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఇటీవల చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి తగు సూచనలు సలహాలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా నాలుగు రోజులపాటు ఆర్జిత సేవలను నిలిపివేశారు. వేసవి దృష్ట్యా భక్తులకు పార్కింగ్, చలువ పందిళ్లు, తాగునీటి వసతి కల్పిస్తోంది. గుట్టపైన ప్రధాన ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. గుట్ట కింది నుంచి పైకి వెళ్లే దారిలో భారీ స్వాగత తోరణాన్ని మరియు చూపారులను ఆకట్టుకునే లైటింగ్ను ఏర్పాటు చేశారు. భక్తులు భారీగా తరలిరానున్న నేపథ్యంలో ఆలయ ప్రాంగణంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో సాధారణ సమావేశం




**గజ్వేల్ మే 19 (మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో సోమవారం లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గోలి సంతోష్, లయన్ దుర్గా ప్రసాద్, లయన్ రాంపనిధర్ రావు,లయన్ పరమేశ్వర చారి మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని,సేవకు ప్రతిరూపం లయన్స్ క్లబ్ అని, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ, లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ 11 వ జనరల్ బాడీ మీటింగ్ హాజరైన లయన్స్ క్లబ్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు,ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు మల్లేశం గౌడ్, లయన్ నంగునూరి సత్యనారాయణ,లయన్ నేతి శ్రీనివాస్,లయన్ దొంతుల సత్యనారాయణ,లయన్ గుడాల రాధాకృష్ణ,లయన్ డాక్టర్ కుమారస్వామి, లయన్ సంతోష్,లయన్ ఎల్లం రాజు, టీచర్ సంతోష్, లయన్స్ క్లబ్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# నిత్య అన్నదాతకు సన్మానం..



**శంకరపట్నం:మే19(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలం కేశవపట్నంలో నిత్య అన్నదానం చేస్తున్న గురుస్వామి గుర్రం వాణి-వెంకటేశం దంపతులకు కేశవపట్నం హనుమాన్ స్వాముల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.వారు చేస్తున్న విశేష నిత్య అన్నదానకార్యక్రమాన్ని గాను దంపతులకు శాలువా మరియు మాలలతో సత్కారం చేశారు.ఈ సందర్భంగా గురు స్వాములు మాట్లాడుతూ.. వారి విశేష సేవాదృక్పథం అమోగం అని వారి కుటుంబానికి ఆయురారోగ్యాలు అష్ట ఐశ్వర్యాలు బోగభాగ్యాలు ఇవ్వాలని ఆ హనుమంతుని కృప కటాక్షం ఎల్లవేళలా ఉండాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గ్రామ స్వాములు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ చండీశ్వర బీరప్ప కామరాతి కళ్యాణ మహోత్సవం



**గజ్వేల్ మే 19 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం తునికి ఖల్స గ్రామంలో సోమవారం కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ చండీశ్వర బీరప్ప కామరాతి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగ నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు, మహా అన్న ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా కురుమ పెద్దలు మాట్లాడుతూ కురుమల కుల దైవం శ్రీ చండీశ్వర బీరప్ప కామరాతి కళ్యాణ మహోత్సవానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, సకాలంలో వర్షాలు పడి పంటలు సమృద్ధిగా పండాలని, పండిన పంటలకు గిట్టుబాటు ధర లభించాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని కోరుకోవడం జరిగిందన్నారు. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి గ్రామంలో ఘనంగా నిర్వహించే శ్రీ చండీశ్వర బీరప్ప కామరాతి కళ్యాణ మహోత్సవం ఈ సంవత్సరం అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగిందని, సంతోషంహావ్యక్తంహాచేశారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం అధ్యక్షుడు నీలం శ్రీశైలం,హాఉపాధ్యక్షుడు మల్లేశం, కురుమ కుల సంఘం సభ్యులు, యువకులు, చిన్నారులు, మహిళలు,హాగ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

### హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో

## అర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**హనుమకొండ వే19(మనవార్త ప్రతినిధి):** ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని ప్రజలు అందించిన వినతులను సంబంధిత శాఖల అధికారులు వెంటనే పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో సంబంధిత శాఖల అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 86 వినతులను జిల్లా కలెక్టర్ కు అందజేశారు.ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వినతులను స్వీకరిస్తూ ఆ సమస్యలపై పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై. వి. గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, సిపిఓ సత్యనారాయణరెడ్డి, పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించిన ఎంపి, కలెక్టర్



**జహీరాబాద్, మే 19 (మన వార్తా):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఈ నెల 23 న జహీరాబాద్ లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడానికి వస్తున్నందున సంగారెడ్డి జిల్లా అధికారులతో పాటు, జహీరాబాద్ అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు విధి నిర్వహణలో తీరిక లేకుండా ఉన్నారు. అందులో భాగంగా సోమవారం జహీరాబాద్ ఎంపి సురేశ్ కుమార్ షెట్కార్ జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి, తహసీల్దార్ దశరథ్ లు హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి చంద్రశేఖర్, ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



**నిజాంపేట వే 19 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
నిజాంపేట మండల పరిధిలోని నందిగామ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బ్రహ్మచారి యొక్క ఇల్లు 765 డిజీ రోడ్డు పనులలో భాగంగా షెడ్డుతో పాటు అతని నివసించే ఇల్లు తొలగించడం జరిగిందని బాధితుడు ఆవేదన చెందుతున్నాడు. గత సంవత్సరం రేకుల షెడ్డు తొలగించారని ఇప్పుడు మేము నివసించే రూమును కోల్పోయామన్నారు. ఇకనైనా స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, చొరవతో ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందించేలా చూడాలని బాధితుడు వేడుకుంటున్నాడు.

### బీసీల్లో అవగాహన,ఐక్యతను,చైతన్యాన్ని కల్పించుటకు త్వరలో

## బీసీ సాధికారిత సంఘం ప్రతినిధుల చైతన్య సదస్సు



**-కొండ దేవయ్య అధ్యక్షులు రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం..**
**పోలాస నరేందర్ జిల్లా అధ్యక్షులు ఉమ్మడి కరీంనగర్ జిల్లా మరియు రాజన్న సిరిసిల్లా జిల్లా, బీసీ సాధికారిత సంఘం..**
**వేములవాడ , మే 19 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
వేములవాడ పట్టణంలోని రెండవ బై.పాస్ రోడ్డులోని ఉత్తర తెలంగాణ జిల్లాలకు చెందిన బీసీ సాధికారిత సంఘం కార్యాలయంలో సోమవారం రోజు మధ్యాన్నము బీసీ సాధికారిత సంఘం ముఖ్య నేతల సమావేశం జరిగినది. రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు కొండ దేవయ్య ,రాజన్న సిరిసిల్లా జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పోలాస నరేందర్ తో పాటుగా బీసీ నేతలు చింతలకోటి రామస్వామి గౌడ్,మ్యాణ రాజేష్,అన్నారపు ఇస్తారి,ఓన్నారపు దేవయ్య తదితరులు పాల్గొన్నారు.రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు కొండ దేవయ్య మాట్లాడుతూ, గత కొన్ని దశాబ్దాల నుండి బీసీ వర్గాలు బీసీ సంక్షేమము కొరకు బీసీ జనాభా దామాషా ప్రకారం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు బడ్జెట్లో నిధులు కేటాయించాలని,బీసీ జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థలలో,చట్ట సభల్లో, విద్య, ఉపాధి,ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని ఉద్యమాల ద్వార,వినతి పత్రాల ద్వార, కోరుతున్నప్పటికి,స్వాతంత్ర్య ఫలాలు, రాజ్యాంగ ఫలాలు సక్రమంగా అందడం లేదని,బడ్జెట్లో బీసీ కులవృత్తులకు సరైన కేటాయింపులు లేక, బీసీ కార్పొరేషన్లకు,ఫెడరేషల్లకు నిధులు లేక రోజు రోజుకు బీసీ కులచేతి వృత్తులు అంతరించి పోతున్నాయని, బీసీ కులాలకు జీవనోపాధి లేక కొన్ని బీసీ కుటుంబాల బ్రతుకులు చితికి పోతున్నాయని,అందుకు గాను ముందుగా బీసీల్లో అవగాహన,ఐక్యతను,చైతన్యాన్ని పెంపొందించుటకై జూన్ మాసంలో వేములవాడలో బీసీ సాధికారిత సంఘం ప్రతినిధుల చైతన్య సదస్సును ఏర్పాటు చేయుటకు సన్నాహాలు చేస్తున్నామని,ఇట్టి బీసీ చైతన్య సదస్సును రాజకీయాలకు అతీతంగా నిర్వహించడం జరుగునని,సదస్సుకు అఖిలపక్ష నేతలను ఆహ్వానిస్తున్నామని,వారికి బీసీల సమస్యలను వివరిస్తామని,వారి ద్వార బీసీ సమస్యలను రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల దృష్టికి వెళ్ళేలాగ వాటి పరిష్కారం జరిగేలాగ అఖిలపక్ష నేతలను కోరనున్నట్లు రాష్ట్ర సంఘం అధ్యక్షులు కొండ దేవయ్య అన్నారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ మాట్లాడుతూ,బీసీ ఉద్యమాల ఫలితంగా,రాష్ట్రంలో కులగణన జరిగి బీసీ జనాభా,ముస్లిం బీసీ జనాభా మొత్తం కలిపి 56.36 అని తేలిందని,స్థానిక సంస్థలలో, విద్య, ఉపాధి,ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లను రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తూ,ఉభయ సభల్లో తీర్మానం చేసి గవర్నర్ ఆమోదంతో కేంద్రానికి వేరు,వేరుగా రెండు బిల్లులను పంపించడం జరిగిందని,అందుకు గాను, కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా కులగనన చేపట్టుటకు తీసుకున్న నిర్ణయం పట్ల రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలకు మరియు రాష్ట్ర ఉభయ సభల్లో రిజర్వేషన్ బిల్లులను ఏకగ్రీవంగా తీర్మానం చేసిన అఖిలపక్ష పార్టీల నేతలకు,శాసనసభ్యులకు,ఎమ్మెల్సీలకు నరేందర్ బీసీ సాధికారిత సంఘం పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.బీసీ రిజర్వేషన్ బిల్లుల ఆమోదం చట్టబద్ధంగా, శాస్త్రీయంగా, సంపూర్ణంగా అమలు చేయాలని,చట్ట సభల్లో బీసీల జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని,కేంద్ర ప్రభుత్వంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని,త్వరగా కేంద్ర ప్రభుత్వం కూలగణన సర్వేను చేపట్టాలని,బీసీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ పథకం బకాయిలు చెల్లించాలని,మహాత్మా జ్యోతిభా పూలే విదేశీ విద్యా నిధి కోటాను 300 నుండి 1000 మంది విద్యార్థుల వరకు పెంచాలన్న తదితర సమస్యలను అఖిలపక్ష నేతల ద్వార ప్రభుత్వాల దృష్టికి తీసుక వెళ్లేలాగ కృషి చేస్తామన్నారు.

## ఆకట్టుకున్న అ'పూర్వ' సమ్మేళనం




**వేములవాడ మే 19 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**
వారంతా 20ఏండ్ల క్రితం కలిసి చదువుకున్నారు. ప్రస్తుతం వృత్తి, ఉద్యోగ, కుటుంబ బాధ్యతలు తదితర కారణాల వల్ల ఎక్కడెక్కడో స్థిర పడ్డారు. అయినప్పటికీ మళ్ళీ అందరం ఒక్క దగ్గర కలిసి ఆనాటి మధుర జ్ఞాపకాలను, అపూర్వ ఘట్టాలను గుర్తు చేసుకోవాలనుకొన్నారు. అనుకున్నట్లే ఆదివారం అందరూ ఒక్కచోటికీ చేరారు. ఆనాటి మధుర స్మృతులను, తరగతి గదుల్లో చేసిన అల్లర్లను, గురువులు నేర్పిన విద్యను, వారి త్యాగాలను గుర్తు చేసుకుని ఓ వైపు సంతోషాన్ని మరోవైపు భావోద్వేగాలను వ్యక్తం చేస్తూ మళ్ళీ ఒక్కసారిగా వెనకటి రోజుల్లోకి వెళ్ళారు. ఈ అ 'పూర్వ' ఆవిష్కరణకు వేదికగా నిలిచింది రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల. వివరాల్లోకి వెళ్తే గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 2004-2005 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ, మొదటి బ్యాచ్ విద్యార్థులందరూ ఆదివారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనం పేరిట కార్యక్రమం ఏర్పాటు చేసుకుని 20ఏండ్ల తర్వాత అందరూ ఒక్క దగ్గరికి చేరి ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆత్మీయంగా ఒకరినొకరు పలకరించుకున్నారు. అప్పటి పరిస్థితులను నెమరు వేసుకుంటూ ప్రస్తుత పరిస్థితులను పోల్చుకుంటూ ఉల్లాసంగా గడిపారు. ఈ క్రమంలో తమతో కలిసి చదువుకొని అకాల మరణం పొందిన లింగంపల్లి మహేష్, గుంటి సురేష్ తో పాటు పాఠశాల అభివృద్ధికి ఎంతో కృషి చేసిన గెంట్యాల నారాయణ, మాజీ ఎంపీటీసీ చీటి విజయ రావు, ఆనాటి ప్రధానోపాధ్యాయుడు లక్ష్మారెడ్డి ల జ్ఞాపకార్థంగా విద్యార్థులు, అధ్యాపకులు, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు రెండు నిమిషాల మౌనం పాటించి వారి సేవలను గుర్తు చేసుకున్నారు. అనంతరం ఆనాడు విద్య బుద్ధులు నేర్పి ఈనాడు ఇంతటి ప్రయోజకులుగా తీర్చిదిద్దేందుకు కృషిచేసిన గురువులతో పాటు పాఠశాల అభివృద్ధిలో కీలక భూమిక పోషించిన వ్యక్తులను శాలువాలతో ఘనంగా సన్మానించి, వారికి ప్రత్యేక మెమెంటో, పెన్నులను బహుమానంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆనాటి ప్రధానోపాధ్యాయులు ప్రతాప నవీన్ బాబు, అధ్యాపకులు లక్ష్మయ్య, రజినీ, శ్రీనివాస్, భాస్కర్, మురళీ, సతీష్, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు గడ్డం దేవయ్య, మారుపాక లస్మయ్యలతో పాటు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు



**-పుకార్లు నమ్మొద్దు:ఎమ్మెల్యే కవ్వంపల్లి..**
**శంకరపట్నం:మే19(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పునరుద్ఘాటించారు. సోమవారం శంకరపట్నం మండల కేంద్రంలోని రైతు వేదికలో 60 మంది లబ్ధిదారులకు రూ. 15.49 లక్షల రూపాయల విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ..తొలిదపా జాబితాలో పేర్లు లేనివారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.మరో విడుతలో తప్పకుండా వారికి చోటుదక్కుతుందన్నారు.ఈ విషయంలో కొందరు దుష్ప్రచారం చేస్తూ ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నారన్నారు.ఎవరూ కూడా పుకార్లు నమ్మొద్దన్నారు.ఇదే క్రమంలో అధికారులు కూడా అర్హులనే లబ్ధిదారులకు ఎంపిక చేయాలని,అనర్హులను లబ్ధిదారులుగా ఎంపిక చేసి అభాసుపాలు కావొద్దని ఆయన అధికారులకు సూచించారు.ముఖ్యమంత్రి సహాయ నిధి కింద అందించే ఆర్థిక సహాయాలను ఏ మాత్రం జాప్యం లేకుండా చెక్కులు పంపిణీ చేస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి తెలిపారు.ఆర్థిక సహాయాల మంజూరు,చెక్కుల పంపిణీని వేగవంతం చేశామని ఇప్పుడు 15రోజులకోసారి చెక్కులు పంపిణీ చేస్తున్నామన్నారు. ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎదుర్కొంటున్న ఆర్థిక లేమి సమస్యలను ప్రజలు ముఖ్యంగా రైతులు అర్థం చేసుకొని ప్రభుత్వానికి సహకరించాలని ఆయన కోరారు. రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం ఎంతో బృహత్తరమైనదని, ఇప్పటివరకు దొడ్డు బియ్యం తిన్న ప్రజలు సన్నబియ్యంతో నాలుగు వేళ్ల నోట్లోకి వెళుతునందున ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.ఈనెల 23న శంకరపట్నం మండలంలోని తాడికల్, ఆముదాలపల్లి గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ పూజారులు తీర్థప్రసాదాలతోపాటు ఆశీర్వచనాలు అందజేశారు.

## ఘనంగా మడేలేశ్వర్ శీతల దేవి కళ్యాణ మహోత్సవం




**-హాజరైన కంఠారెడ్డి తిరుపతిరెడ్డి..**

**నిజాంపేట మే 19 (మన వార్తా ప్రతినిధి నరేందర్)**

నిజాంపేటమండల కేంద్రంలో సోమవారం శ్రీ మడేలేశ్వర శీతల దేవి కళ్యాణ మహోత్సవాన్ని రజక కులస్తులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నియోజకవర్గ ఇన్చార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి, హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రజక కులస్తుల కులదేవత అయినటువంటి శ్రీమడేశ్వర శీతల దేవి కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఆ మడేలేశ్వరుని కృపతో రజక కులస్తులు గ్రామస్తులు అష్ట ఆయురారోగ్యాలతో ఉండాలని మండలంలో రైతులందరి పాడిపంటలు సుభిక్షంగా పండాలని వేడుకున్నామన్నారు. అనంతరం రజక కులస్తులుఆయనను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పురోహితులువేలేటి లక్ష్మణ శాస్త్రి, సొసైటీ చైర్మన్ బాపురెడ్డి, మాజీ ఎంపీటీసీ బాల్రెడ్డి, చింతల స్వామి, వెంకటస్వామి,కో ఆప్షన్ గౌస్,చల్మేటి నాగరాజు, రాములు గౌడ్,మావురం రాజు,మాజీ సర్పంచ్ సంగుస్వామి,నారా గౌడ్,లక్ష్మీనర్సింలు,వెంకటేశం, తాడెం మల్లేశం,నగేష్,రజక కులస్తులు బూరుగుపల్లి నవీన్, మామిడాల రాజు, బూరుగుపల్లి రామచంద్రం, అప్కారి తిరుమలయ్య, లింగం,రాజు,బూరుగుపల్లి బాబు ఎమ్మార్వో,బాలకృష్ణ రమేష్, లక్ష్మణ్,బాబు,బాలయ్య,పరశు రాములు,రాజయ్య,సత్తయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఇప్ప మంగమ్మకు గణితశాస్త్రంలో డాక్టరేట్



**హసన్ పర్తి మే19(మనవార్త ప్రతినిధి):**హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం కోమటిపల్లి గ్రామంలోని పరిమళకాలనీకి చెందిన ఇప్ప మంగమ్మకు గణితశాస్త్రంలో డాక్టరేట్ పట్టా లభించింది. హైదరాబాద్ లోని అనురాగ్ యూనివర్సిటి డీన్ ప్రొఫెసర్ యం. ముత్తారెడ్డి హైదరాబాద్ లో మంగమ్మకు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పిహెచ్డి డిగ్రీ ప్రధానం చేశారు. ఇప్ప మంగమ్మ మానవీయ శాస్త్ర విభాగంలో ప్రొఫెసర్ వై. ధర్మేందర్ రెడ్డి పర్యవేక్షణలో తన పరిశోధనను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ పరిశోధన శీర్షిక న్యూ మరికల్ సొన్యాషన్స్ ఆఫ్ ఎంహెచ్ డి హీట్ అండ్ మాస్ ట్రాన్స్ఫర్ నానో ఫ్లూయిడ్ ఫ్లో ప్రాబ్లమ్స్ ఓవర్ ఎ ష్రింకింగ్,స్ట్రెచింగ్ సర్ఫేస్ ఇతివృత్తం ఆధారంగా చేయబడింది. ఇది ద్రవగతి శాస్త్రం,కంప్యూటేషన్ హీట్ ట్రాన్స్ఫర్ రంగాల్లో వినూత్న ప్రయోగాలకు సహకురుస్తుంది. ఈ పరిశోధనలో నానోద్రవాల ఎంహెచ్ డి ప్రవాహ లక్షణాలను విశ్లేషిస్తూ పరిశ్రమలు, ఇంజనీరింగ్ అనువర్తనాలకు సంబంధించి సంక్లిష్ట సరిహద్దు సమస్యలను పరిష్కరించేందుకు ఆధునిక సంఖ్యారీతి పద్ధతులను ఉపయోగించారు. ప్రస్తుతం డాక్టర్ ఇప్ప మంగమ్మ హుజురాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణితశాస్త్ర అధ్యాపకురాలిగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్,అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేస్తూ ఆమెను అభినందించారు.

## గోదాం సీజ్, నకిలీ విత్తనాలు స్వాధీనం



**నిజాంపేట మే 19 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో గుర్తు తెలియని ప్రదేశంలో ఉంచిన 30 క్వింటాళ్ల వరి విత్తనాలను స్వాధీన పరుచుకున్నామని మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి అన్నారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామానికి చెందిన రెయిన్ బో అగ్రిగెట్ సీడ్స్ కు సంబంధించి మోహన్ అనే డీలర్ కల్వకుంట గ్రామానికి చెందిన వారికి విత్తనాలను సప్లై చేస్తుండగా గ్రామస్తులు అడ్డుకోవడంతో ఘటన స్థలానికి పోలీసులు వ్యవసాయ అధికారులు చేరుకొని నకిలీ విత్తనాలను పట్టుకున్నారు. నకిలీ విత్తనాలను సప్లై చేస్తున్న మోహన్ పై చట్టపరమైన చర్యలకు సిఫారసు చేయడం జరిగిందని మండల ఏవో తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మురళి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నర్మాలలో నీటి కట కట..



**- మంచి నీటి కోసం ఖాళీ బిందెలతో మహిళల నిరసన..**

**గంభీరావుపేట. మే 19 మన వార్త ప్రతినిధి.**

గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలో 6,7,8 వార్డులలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని కాలని వాసులు సోమవారం నిరసన చేపట్టారు. మహిళలు ఖాళీ బిందెలు బకెట్లతో కాలనీలో నిరసన తెలిపారు. 20 రోజుల క్రితం రెండు బోర్లు కాలిపోయయని ఇప్పటి వరకు మరమ్మతులు చేయించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ నీరు ఒకటి రెండు బిందెలు మాత్రమే వస్తున్నాయని వాపోయారు. గ్రామపంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని, బోర్లు రిపేర్లు చేయడానికి డబ్బులు లేవని చెబుతున్నారని మమ్మల్ని పట్టించుకునే నాధుడే కరువయ్యారని కాలనీవాసులు మండిపడ్డారు.

## సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య



**-ఎంపీ క్యాంప్ ఆఫీసులో సీఎం సహాయ నిధి చెక్కులు అందజేత..**

**హనుమకొండ మే19(మనవార్త ప్రతినిధి):**ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచేందుకు సీఎం సహాయనిధి ఉందని, అర్హులైన ప్రతి ఒక్కరు ఈ సీఎం ఫండ్ను సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. సోమవారం హన్మకొండ కనకదుర్గ కాలనీలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు 3లక్షల 94 వేల 500 రూపాయల సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసారు. ప్రజా ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తుందని ఎంపీ అన్నారు. ఈ సందర్భంగా చెక్కు మంజూరు కోసం సహకారాలు అందించిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య కి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి



**-ప్రజావాణి ఫిర్యాదులు- 37 జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) జి.సంపత్ రావు...**

**ములుగు మే 19 మనవార్త**

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. సంపత్ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు,వినతులను అదనపు కలెక్టర్ సంపత్ రావు స్వీకరించామని తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణిని ఆశ్రయిస్తున్నారని,వారి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి పోర్టల్ లోని పెండింగ్ దరఖాస్తులను కూడా పరిష్కరించాలని,సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో 37 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 10,గృహ నిర్మాణ శాఖకు 09, పెన్షన్ 02, ఉద్యోగం కోసం 01,ఇతర శాఖలకు సంబంధించినవి 15 దరఖాస్తులను స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు సమావేశంలోనే బదిలీచేసి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ అధికారితుల రవి,సివిల్ సప్లై అధికారి ఫైజల్ హుస్సేన్, సివిల్ సప్లై మేనేజర్ రాంపతి, డి ఎస్ సి ఓ అధికారి లక్ష్మణ్ నాయక్,డి సి ఓ అధికారి సర్దార్ సింగ్, బి డబ్ల్యు ఓ అధికారిని శిరీష, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, విద్యుత్ శాఖ అధికారి నాగేశ్వరరావు, లీడ్ బ్యాంకు మేనేజర్ జయప్రకాష్ వివిధ జిల్లా స్థాయి అధికారులు, రెవెన్యూ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని కాపాడతాం...



**-పలు విజ్ఞప్తులు ఫిర్యాదులపై దరఖాస్తులు స్వీకరణ....**

**-యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు....**

**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 19 / మన వార్త జిల్లా ప్రతినిధి**

నిరుపేద షెడ్యూలు కులాలకు ప్రభుత్వం మంజూరు చేసిన భూమిని ఆక్రమణకు గురి కాకుండా భద్రత కల్పిస్తూ రక్షణ ఏర్పాటు చేస్తామని జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు.

సోమవారం గ్రీవెన్స్ డే పురస్కరించుకొని కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి పలు విజ్ఞప్తులు ఫిర్యాదులపై దరఖాస్తులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులలో కొన్ని ఈ విధంగా ఉన్నాయి. 1971 సంవత్సరంలో భువనగిరి మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో 85 సర్వేనెంబర్ లోని నాలుగు ఎకరాల భూమిని షెడ్యూల్ కులాలకు ఇల్లు నిర్మించుకునేందుకు అందజేయడం జరిగిందని , సుమారు రెండు ఎకరాలలో 33 కుటుంబాలు ఇండ్లు నిర్మించుకోగా , రెండు ఎకరాల భూమి ఉందని , పరిసరాలలోని ఇతర కులస్తులు స్థలాన్ని ఆక్రమిస్తున్నారని , అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని , లేనిపక్షంలో కనీసం భద్రత అయినా కల్పించాలని దాసరి స్వామి , రామచంద్రయ్య , కూరం పోశాల్ , దాసరి రాములు , జైపాల్ , అశోక్ , జంగిడి గండయ్య , రావుల అయోధ్య తదితరులు కలెక్టర్కు విజ్ఞప్తిని అందజేశారు. అదే వార్డులోని బొమ్మాయిపల్లికి చెందిన సర్వే నెంబర్ 118 లో వెనుకబడిన తరగతుల వారికి 68 ప్లాట్లు మంజూరు చేశారని , ప్లాట్ లకు లేఅవుట్ చేయించి , హద్దులు గుర్తించి , నెంబర్లు వేయించి ఇవ్వాలని భవాని , విజయలక్ష్మి , రేణుక , సుశీల , అనిత తదితరులు విజ్ఞప్తిని కలెక్టర్ కు అందజేశారు. జిల్లాలోని చౌక ధర దుకాణాల డీలర్లు తమ విజ్ఞప్తిని అందజేస్తూ మార్చి మాసం నుండి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నందున సుమారు 350 షాపులలో ఫిబ్రవరి మాసం నుండి దొడ్డు బియ్యం పంపిణీ నిలిపి వేసినందున స్టాక్ నిల్వ ఉన్నదని , అటు స్టాక్ నిల్వ ఉండటం వర్షాకాలంలో బియ్యం తడిసే పరిస్థితి ఉన్నదని అంతే కాకుండా పురుగు పడుతున్నదని ఇదే పురుగు సన్న బియ్యం కూడా పట్టే ప్రమాదం ఉన్నందున దొడ్డు బియ్యం స్టాకును త్వరతగతిన తిరిగి తీసుకోవాలని విజ్ఞప్తిని అందజేశారు. అలాగే సన్న బియ్యం తూకం వేసి ఇవ్వాలని విజ్ఞప్తిని డీలర్ల తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లా అధ్యక్షులు ఎలగల రాజయ్య తోపాటు 12 మండలాల డీలర్లు గ్రీవెన్స్ సెల్ కు విచ్చేసి అందజేశారు. బీబీనగర్ మండలం గూడూరు కు చెందిన గుమ్మడి జగదీష్ తన దరఖాస్తు అందిస్తూ తనకు 65 సంవత్సరంలు ఉన్నాయని , దివ్యాంగుడు నని , తనకు పెన్షన్ మంజూరు చేయాలని , అదేవిధంగా ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేయాలని దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి విజ్ఞప్తిని అధికారులు సమగ్రంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు వేగవంతంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వీరారెడ్డి , జెడ్పి సిఈఓ శోభారాణి , డిఆర్డిఓ నాగిరెడ్డి , జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 14వ తేదీన సబ్ నేషనల్ లోక్ అదాలత్...

**-సెక్రటరీ సీనియర్ సివిల్ జడ్జ్ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ వి. మాధవి లత...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 19 / మన వార్త జిల్లా ప్రతినిధి**

జూన్ 14వ తేదీన సబ్ నేషనల్ లోక్ అదాలత్ నిర్వహించ బడుతుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సెక్రటరీ సీనియర్ సివిల్ జడ్జ్ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ వి. మాధవి లత తెలిపారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవల ప్రదాత, హైదరాబాద్ నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ , న్యూఢిల్లీ , తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ , హైదరాబాద్ , ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి/చైర్మన్ , డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, యాదాద్రి-భువనగిరి మార్గ దర్శకాలకు అనుగుణంగా , ఈ అథారిటీ అన్ని సివిల్ , క్రిమినల్ కాంపౌండబుల్ , ప్రీ-లిటిగేషన్ విషయాల పరిష్కారం కోసం ప్రీ-సిట్టింగ్లను నిర్వహిస్తోందని తేదీ 14.06.2025న జరగనున్న జాతీయ లోక్ అదాలత్ దృష్ట్యా యాదాద్రి-భువనగిరి జిల్లాలోని ప్రతి కోర్టులో లోక్ అదాలత్ బెంచ్ లను ఏర్పాటు చేస్తోందని , లోక్ అదాలత్ బెంచ్ లను ఉపయోగించుకోవడానికి వారి విషయాలను పరిష్కరించడానికి , శాంతి యుతంగా , స్నేహ పూర్వకంగా జీవించడానికి పట్టణ , గ్రామీణ ప్రతి మారుమూల గ్రామాలలో విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఈ అథారిటీ వీడియో , ఆడియో క్లిప్ల ద్వారా 14.06.2025 వరకు జిల్లాలోని అన్ని పంచాయతీ కార్యదర్శులకు అవసరమైన సూచనలను జారీ చేయడం ద్వారా ప్రతి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉన్న పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ద్వారా ఆడియో క్లిప్ ప్లే చేయడానికి వాట్సాప్ నంబర్కు పంపిస్తున్నట్లు తెలిపారు. అన్ని గ్రామపంచాయతీ లలో అందు గబాటులో ఉన్న ప్రజా చిరునామా వ్యవస్థ ద్వారా గ్రామస్తులందరినీ సమీకరించడానికి జాతీయ లోక్ అదాలత్ యొక్క ఆడియో క్లిప్ను 14.06.2025 వరకు ప్లే చేయడానికి వెంటనే చర్య తీసుకోవాలన్నారు.

## ఇండోర్ బ్యాడ్మింటన్ గురించి ప్రజావాణిలో దరఖాస్తు



**చేగుంట మే 19 (మన వార్తా ప్రతినిధి నరేందర్)**
మెదక్ జిల్లా చేగుంట పట్టణానికి చెందిన బ్యాడ్మింటన్ క్లబ్ ఆధ్వర్యంలో ఇండోర్ బ్యాడ్మింటన్ స్టేడియం గురించి మెదక్ లోని కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణిలో దరఖాస్తు అందజేశారు. చేగుంట లోని ప్రభుత్వ స్థలంలో ఆరు గుంటల స్థలం ఇండోర్ బ్యాడ్మింటన్ స్టేడియం గురించి స్థలం కావాలి అని ప్రజా వాణి లో డిఆర్ఓ భుజంగరావు కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. డి ఆర్ ఓ వెంటనే స్పందించి చేగుంట లోని సంబంధిత అధికారులకు ఫోన్ చేసి ఇండోర్ బ్యాడ్మింటన్ కు కావలసిన స్థలం గురించి స్థల సేకరణ చేపట్టి వివరాలు ఇవ్వగలరని అధికారులకు తెలియజేయనైనది. ఈ కార్యక్రమంలో పి విష్ణు, కే ప్రశాంత్, ఎ. సుకెందర్, కే. శ్యామ్, ఎ మహేష్, సి. ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన తహసిల్దార్ మన్నన్ చిన్న శంకరంపేట

**మే 19 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
చిన్న శంకరంపేట మండలంలోని గవలపల్లి, మడూర్, మిర్జాపల్లి, గ్రామాలలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను చిన్న శంకరంపేట తహసిల్దార్ మన్నన్ పరిశీలించారు, వర్షాలు కురుస్తున్నందున వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే తూకం వేసి రైస్ మిల్లులకు తరలించాలని, తరలించిన ధాన్యానికి సంబంధించిన వివరాలను ట్యాబ్ లో వెంటనే నమోదు చేయాలని ఆయన నిర్వాహకులను సూచించారు,

## బి.టి.ఆర్ ఫౌండేషన్ సంబరాలు..



**–నిరుపేద కుటుంబ వివాహాలకు నేటితో 500 ల టేకు మంచాలు అందజేత...**
**ఇల్లంతకుంట మే 19 (మన వార్త ప్రతినిధి):**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలో బి.టి.ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బెంద్రం తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని నిరుపేద కుటుంబాల ఆడబిడ్డల పెళ్లిలకు నేటి రోజు వరకు 500 ల పెళ్లి జంటలకు కళ్యాణ కానుకగా 60 లక్షల రూపాయల టేకు మంచాలను అందజేశారు. ఈ సందర్భంగా బి.టి.ఆర్ ఫౌండేషన్ సేవ ప్రతినిధుల ఆధ్వర్యంలో సోమవారం రోజున బస్టాండ్ ఆవరణలో ఫౌండేషన్ అధ్యక్షులు బెంద్రం తిరుపతిరెడ్డిని ఘనంగా సన్మానించి,ప్రజలకు పండ్లు,స్వీట్లు పంపిణీ చేశారు.(నిరుపేదలకు సేవ చేయాలనే గుణం కొందరిలోనే ఉంటుంది ఆ కోవకు చెందినదే బి.టి.ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బెంద్రం తిరుపతిరెడ్డి కి చేరుతుందని అన్నారు).అనంతరం బి.టి.ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాట్లాడుతూ ఇల్లంతకుంట మండల ఆడబిడ్డల వివాహాలకు కళ్యాణ కానుకగా ఇప్పటివరకు 500 ల పెళ్లిలకు 60 లక్షల రూపాయల టేకు మంచాలను ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు,ప్రతి గ్రామాల్లో ఆడబిడ్డల వివాహాలకు ఇలా సహాయం చేయడం గ్రామాల్లో ఫౌండేషన్ సేవా ప్రతినిధులపై ప్రజల చూపే ఆధార అభిమానాలు వేల కట్టలేమన్నారు,సేవా ప్రతినిధులు,పాత్రికేయులు,యువత సమాచారాలతోనే ఈ 500 పెళ్లి లకు మంచాలు అందించగలిగిన మన్నారు.ఇలాగే మీ అందరి సంపూర్ణ సహకారాలు అందించాలని కోరుకుంటున్నామన్నారు,ఆడబిడ్డల వివాహాలకు ఇలాగే మంచాలను జీవితాంతం అందజేస్తామన్నారు.ఈ పుణ్య శుభ కార్యక్రమాలకు సమస్త ప్రజల మన్ననలు,ఆశీస్సులు ఉంచాలని ప్రార్థిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమం సంబరాలలో మండలంలోని అన్ని గ్రామాలలోని ఫౌండేషన్ సేవా ప్రతినిధులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కుప్పను డికొని పలువురికి గాయాలు



**వీణవంక, మే 19, (మన వార్త ప్రతినిధి) :**
కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గంలోని హుజూరాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందుకుంట, కమలాపూర్ మండలాల్లో ఆరుగాలం కష్టించి పండించిన పంటను ఎండ బోసేందుకు స్థలం లేక, నిత్యం ప్రయాణించే రోడ్లపై ధ్యానంను ఎండబోస్తున్నారు. ఇలా చేయడం వల్ల రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయి. అటు పోలీసులు, ఇటు అధికారులు రైతులకు పలుమార్లు చెప్పిన పట్టించుకోకపోవడంతో రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని ప్రయాణికులు బాహాటంగా చెబుతున్నారు. ఆదివారం రాత్రి వీణవంక మండలం వల్భాపూర్ గ్రామ శివారులో వరి కుప్పలకు బైక్ ఢీకొని పలువురు తీవ్ర గాయాలపాలయ్యారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారంగా కంచ కుమార్, పావని, వారి కుమారుడు పరకాల నుంచి కోర్కల్ గ్రామానికి వస్తుండగా వల్భాపూర్ గ్రామ శివారులో వరి ధాన్యం కుప్పను డీకొని తీవ్ర గాయాలపాలయ్యారు. సంఘటన గుర్తించిన గ్రామస్థులు 108 వాహనానికి సమాచారం అందించి, ఆసుపత్రికి తరలించారు. ఇది ఇలా ప్రతి పంటకు రైతులు రోడ్ల ధాన్యం ఎండబోయడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని అధికారులకు, పోలీసులకు తెలిసిన ప్రత్యామ్నంగా రైతులు పంట ఎండబోసేందుకు స్థలం కేటాయించకపోవడం పట్ల ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, పోలీసులు గుర్తించి రోడ్లపై ధాన్యం పంటను రోడ్లపై ఎండబోయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రయాణికులు చేతులెత్తి వేడుకుంటున్నారు.

## రాజీవ్ యువ వికాసం ఇందిరమ్మ ఇండ్లు పథకాల లబ్దిదారుల

# దరఖాస్తుల స్క్రూటిని ప్రక్రియను వేగవంతంగా చేపట్టాలి



**–సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**
**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 19 / మన వార్త జిల్లా ప్రతినిధి**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్లాగ్ షిప్ ప్రోగ్రాములైన రాజీవ్ యువ వికాసం ఇందిరమ్మ ఇండ్లు పథకాలకు చేసుకున్న లబ్ధిదారుల దరఖాస్తు స్క్రూటీని ప్రక్రియను వేగవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ అనంతరం ఫ్లాగ్ షిప్ ప్రోగ్రాం లపై సంబంధిత శాఖల అధికారులతో దరఖాస్తుల స్క్రూటీని ప్రక్రియపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ రెండవ తేదీన రాజీవ్ యువ వికాస పథకం ఇందిరమ్మ ఇండ్లు పథకాలను అర్హులైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను జారీ చేయవలసి ఉన్నందున స్క్రూటిని ప్రక్రియను వేగవంతంగా చేపట్టాలన్నారు.బ్యాంకులలో దరఖాస్తులు పెండింగ్ లేకుండా 95 శాతం పూర్తయిందన్నారు. 4314 దరఖాస్తులు మాత్రమే పెండింగ్లో ఉన్నందున అందుకు కారణాలను విశ్లేషించి తగిన ధ్రువీకరణ పత్రాలు సమర్పించని లబ్ధిదారుల దరఖాస్తులను నోటీసులు ఇచ్చి తెలపాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలో భాగంగా 160 ఇండ్లు బేస్మెంట్ పూర్తి చేసుకున్న లబ్ధి దారులకు లక్ష రూపాయలు వారి ఖాతాలలో వేయడం జరిగిందన్నారు. ఇప్పటికీ మొదలు పెట్టని లబ్ధిదారులను ఎంపీడీవోల ద్వారా గుర్తించి డి ఆర్ డి ఓ ద్వారా చేయూతని ఇప్పించాలన్నారు. వర్షాకాలం సమీపిస్తున్నందున పునాది చేపట్టి బేస్మెంట్ త్వరితగతిన పూర్తి చేసుకోవాల్సిన అవసరం ఉందని , వర్షాలు పడుతుండగా గోడలు నిర్మించు కోవచ్చునని క్యూరింగ్ కు అవకాశం ఉంటుందన్నారు. పునాదిలో ఉంటే గుంటలలో నీళ్లు నిలిచి ఇంటి నిర్మాణం చేపట్టలేని పరిస్థితిలు ఉత్పన్నమ వుతాయన్నారు.ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం తగదని సత్వరమే పరిష్కరించాలని , అలాగే ప్రజా పాలనలో కూడా సుమారు 30 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు.అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యపు రాశులు నిలవ ఉండకుండా చర్యలు తీసు కోవాలన్నారు. లారీల కొరత సృష్టిస్తే సదరు కాంట్రాక్టర్లను బ్లాక్లిస్టులో పెడతామన్నారు. వారం రోజులపాటు అధికారులు అశ్రద్ధ చేయకుండా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టి రైతులకు అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి , జెడ్పి సిఈఓ శోభారాణి , డిఆర్డిఓ నాగిరెడ్డి , జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పది ఏండ్ల బిజెపి పాలనలో పేదలకు ఒరిగిందేమీ లేదు




**–ఒకే ఎన్నిక విధానం నిరంకుశ మైనది...**
**–యుద్ధం వద్దు శాంతి కావాలనే వారు దేశద్రోహుల...**
**–సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు..**
**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 19 / మన వార్త జిల్లా ప్రతినిధి**బీజేపీ నిరంకుశ విధానం విడనాడి పేరుకుపోయిన ప్రజా సమస్యలను పరిష్కరించాలని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని సాధన స్కూలులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతీ విషయం లో నియంతృత్వ వైఖరి అవలం బిస్తుందన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నిక పేరుతో నిన్న హైదరాబాద్ లో అవగాహన సభ పెట్టారని దానికి కేంద్ర మంత్రి ఆన్లైన్ లో హాజరయ్యారని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఒకే ఎన్నిక విధానం అసాధ్యం అన్నారు. రాజుల పరిపాలన దిశగా బీజేపీ అడుగులేస్తోందని విమర్శించారు. ఒకే దేశం ఒకే ఎన్నిక అంశం పై జరిగే నష్టాన్ని ఆయన వెళ్ళడించారు. పహాల్గం ఉగ్రదాడి విషయంలో బీజేపీ విధానం తానే పాలక వర్గం తానే ప్రతిపక్షంగా వ్యవహరిస్తున్న తీరును ఆయన ఎండగట్టారు. ఉగ్రదాడీ విషయంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించాల్సిన సమయంలో ప్రతిపక్ష కాంగ్రెస్ , తృణమూల్ కాంగ్రెస్ లాంటి పార్టీ ల నుండి హాజరయ్యే ప్రతినిధులను బీజేపీ నిర్ణయిన్చడం ఏంటని వారు ప్రశ్నించారు. బీజేపీ సర్కారు వైఫల్యం కారణంగానే ఉగ్ర దాడి జరిగిందని ఆరోపించారు.ఉమ్మడి రాష్ట్రాల ప్రజల ఆరోగ్య ప్రయోజనాలు కాపాడే ఎయిమ్స్ లో సరైన వసతులు లేవని బీబీనగర్ ఎయిమ్స్ ను ఆయన స్వయానా సందర్శించినట్లు తెలియజేసారు. శానిటేషన్ రోగులకు సౌకర్యాలు కల్పించడంలో విఫలం అయ్యారని స్థానిక కేంద్ర మంత్రులు ఎయిమ్స్ ను పట్టించుకోపోవడం విచారకరం అన్నారు. ఈ మీడియా సమావేశంలో సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య , మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు , సీపీఎం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ , రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా , జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు తదితరులు పాల్గొన్నారు.

## ఏఎంసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**–ధాన్యాన్ని కొనుగోళ్లు వేగవంతంగా జరగాలి...**
**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 19 / మన వార్త జిల్లా ప్రతినిధి**
ధాన్యం కొనుగోలు వేయకవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అధికారులను ఆదేశించారు. సోమవారం రోజున చౌటుప్పల్ మండలం లోని నేలపట్ల సహకార సంఘ కొనుగోలు కేంద్రాన్ని , జై కేసారం ఎఫ్ పి ఓ దాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదేవిధంగా మండల కేంద్రంలోని ఏఎంసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో మాట్లాడి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని వెంటనే విక్రయించుకునేలా సిద్ధం కావాలని అకాల వర్షాల వల్ల ధాన్యం తడిసిపోయే ప్రమాదం ఉందన్నారు. టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని రైతులకు సూచించారు. కొనుగోలు లో ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. లారీలను పంపడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులను హెచ్చరించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి నిర్వహణ తీరును తనిఖీ చేసి పరిశీలించారు. అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కొనుగోలు చేసిన ధాన్యం ఎట్టి పరిస్థితుల్లోనూ కేంద్రాల్లో ఉంటానికి వీలులేదని వెంటనే తరలించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.లారీల కొరత లేకుండా సంబంధిత యాజమానులతో మాట్లాడి తక్షణమే కొనుగోలు కేంద్రాలకు లారీలు ఏర్పాటు చేయవలసిందిగా ఆదేశించారు. ప్యాడి క్లీనర్ లతో ధాన్యాన్ని శుభ్రపరిచి నాణ్యత గల ధాన్యాన్ని విక్రయించాలని రైతులకు సూచించారు. ధాన్యం తేమ శాతాన్ని ప్రతిరోజు పరిశీలించాలని , రైతు వివరాలతో రిజిస్టర్లో నమోదు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అదేవిధంగా రైతులను కూడా అప్రమత్తం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రం సిబ్బంది రైతులు తదితరులు ఉన్నారు.

## శంకరపట్నం తహసిల్దారుగా బాధ్యతలు స్వీకరించిన సురేఖ



**శంకరపట్నం:మే19(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండలం నూతన తహసిల్దార్ గా కే,సురేఖ సోమవారం బాధ్యతలు స్వీకరించారు.ఇంతకుముందు కోహెడ మండల తహసిల్దార్ గా విధులు నిర్వహించిన ఆమె,సాధారణ బదిలీల్లో భాగంగా సోమవారం శంకరపట్నం మండలం తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించారు.ఆమెకు కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు.

# పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుంది



**– సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన ప్రణవ్..**

**జమ్మికుంట/ హుజూరాబాద్ , మే 19( మన వార్త ప్రతినిధి):**
పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబు అన్నారు.సోమవారం హుజూరాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 22,48,500 విలువ చేసే 57 మంది లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ కింద మంజూరు అయిన చెక్కులను ఆయన పంపిణీ చేశారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పేద ప్రజలను ఆర్ధికంగా ఆదుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుందని చెప్పారు. సిఎం సహాయ నిధి పేద ప్రజలకు వెలుగులు నింపుతుందని, ఆపద్బాంధవునిగా ఆదుకుంటుందని,మానవతా దృక్పథంతో సిఎం రేవంత్ రెడ్డి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నారని చెప్పారు.హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా తాము పని చేస్తున్నామని,దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న పనులను పరిష్కరిస్తూ ముందుకు తీసుకువెళ్తున్నామని అన్నారు.అభివృద్ధి సంక్షేమంపై మేము దృష్టి పెడుతుంటే పచ్చ కామెర్ల ఉన్నోనినికి లోకమంతా పచ్చగా కనపడ్డట్టు రీల్ స్టార్ కౌశిక్ రెడ్డి కరీంనగర్ వేదికగా బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి మరో డ్రామాకు తెరలేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు.స్కాంలలో బీఆర్ఎస్ పార్టీ ఆరితేరిందని ఆ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అనేక స్కాం లు చేశారని,ఇప్పుడు అలాంటి స్కాం లకు తావు లేకుండా ప్రజలకు ఉపయోగపడే స్కీం లు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి ప్రజాదరణ పొందుతుంటే అది చూసి ఓర్వలేని కౌశిక్ రెడ్డి చిల్లర ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.గతంలో చెప్పినట్టుగా స్కాం ఎక్కడ జరిగిందో చూపెట్టాలని,కౌశిక్ రెడ్డి లాగా కమలాపూర్ మండలం గుండేడ్ గ్రామంలో గ్రానైట్ వ్యాపారి దగ్గర స్కాం చేసి డబ్బులు తీసుకున్నట్లు కాదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు కొనసాగిస్తూ,నియోజకవర్గంలో కొత్తగా 2వేల కొత్త రేషన్ కార్డులు జారీ చేశామని,రెండేళ్లు ఎమ్మెల్సీ,విప్ గా ఉండి కనీసం కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఒక్కటి అయినా లబ్దిదారులకు పంచావా అని ప్రశ్నించారు.మొదటి విడతలో 3500 మంది లబ్దిదారులకు రాజకీయాలకు అతీతంగా ఇళ్లు కేటాయించామని,ఈ సందర్భంగా ఇళ్ల ఎంపిక విషయంలో పారదర్శకత పాటించామని,నియోజకవర్గంలో ఎవరైనా డబ్బులు డిమాండ్ చేసినట్టు మా దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా వారికి ఇందిరమ్మ ఇళ్లు అల్లాట్మెంట్ కూడా నిలిపివేస్తామని హెచ్చరించారు.రాబోయే రెండు,మూడు నెలల్లో రెండవ విడత ఇందిరమ్మ ఇళ్లు కూడా ప్రారంభం అవుతాయని చెప్పారు.గుంట భూమి లేని వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో చోటు కల్పిస్తామని ఇప్పటికే సంబంధిత మంత్రులకు పూర్తి వివరాలు అందజేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ,మండల అధ్యక్షులు,మహిళా అధ్యక్షురాలు,యూత్ కాంగ్రెస్,సేవాదళ్,సోషల్ మీడియా,సీనియర్ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రావణ నక్షత్రం సందర్భంగా స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో గిరి ప్రదక్షిణ



**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 19 / మన వార్త జిల్లా ప్రతినిధి**
యాదాద్రి తిరుమల శ్రీ స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకొని మంగళవారం రోజు ఉదయం ఆలయ ప్రధాన ద్వారం అనంతరం స్వామివారి పాదాల వద్ద ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామివారి శ్రవణా నక్షత్రం సందర్భంగా సుమారు 450 మంది భక్తులు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నామాలను పటిస్తూ గిరి ప్రదక్షిణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక క్యూ లైన్ ల ద్వారా భక్తులకు దర్శన భాగ్యాన్ని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు , చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణల ఆదేశాల మేరకు ఆలయ సిబ్బంది కల్పించారు. గిరి ప్రదక్షణలో పాల్గొనుచున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలవకుండా మంచినీటి సదుపాయాలు మజ్జిగ వంటివి పంపిణీ చేశారు. ఎండల దృశ భక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్లను ఏర్పాటు చేసినట్లు ఆలయ వ్యవస్థాపక ధర్నాకర్త మానేపల్లి రామారావు తెలిపారు. భక్తుల దర్శనం అనంతరం స్వామి వారి ఏకాదశి సందర్భంగా లడ్డూ ప్రసాదాన్ని పంపిణీ చేశారు.

# సుందరయ్య ఆశయాలను కొనసాగిస్తాం



**–సిపిఎం మండల కార్యదర్శి శీలం అశోక్...**

**జమ్మికుంట, మే 19( మన వార్త ప్రతినిధి):**
పీడిత ప్రజల ఆదర్శప్రాయుడు నాయకుడు నిరాడంబర జీవి పీడిత వర్గాల ప్రజల కోసం నిరంతరం పోరాటాలు చేసిన కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అగ్రవర్ణాలలో పుట్టి తన పేరు చివరన రెడ్డి అనే పదాన్ని తొలగించుకున్న గొప్ప పోరాట పోరాట యోధుడు ఆయన స్ఫూర్తితో వారి ఆశయాలను దేశంలోని పీడిత వర్గాల ప్రజల కోసం నిరంతరం పోరాటాలు చేసి ఆదర్శప్రాయంగా నిలిచిన నాయకుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని జమ్మికుంట మండల సీ పీ ఎం కార్యదర్శి శీలం అశోక్ అన్నారు. కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40 వ వర్ధంతి సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ సుందరయ్య తన జీవితాన్ని మొత్తం బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం మరియు శ్రామికుల కోసం త్యాగం చేశారని సుందరయ్య తనకున్న 100 ఎకరాల భూమి నీ సైతం పేద ప్రజలకు ఇచ్చిన ఘనత తనకే దక్కుతుందని పేర్కొన్నారు.సుందరయ్య ఆశయాలను కొనసాగిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు జక్కుల రమేష్ యాదవ్, వడ్లూరి కిషోర్ నాయకులు సిరికొండ మధునయ్య, మారపల్లి కిరణ్, తెడ్ల మహేందర్, చల్ల సాగర్, శ్రీనివాస్, రమేష్ , చల్ల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణగిరీశున్ని దివ్య విమాన రథోత్సవం..



**–అంగరంగ వైభవంగా స్వర్ణగిరీశున్ని నిత్య కళ్యాణ...**
**–శోభాయమానంగా శ్రీనివాసుడి తిరి వీధి ఉత్సవ సేవ...**
**–స్వర్ణగిరిలో 3500 మంది భక్తులు అన్న ప్రసాదం స్వీకరణ...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 19 / మన వార్త జిల్లా ప్రతినిధి**
కలియుగ ప్రత్యక్ష దైవమైన యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో నేటి ఉదయం సుప్రభాత సేవతో మొదలుకొని రాత్రి ఏకాంత సేవ వరకు పలు కార్యక్రమాలను చేపట్టినట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు ఆలయ ప్రధాన అర్చకులు శ్రవణాచార్యులు తెలిపారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్న ఖచిత స్వర్ణాభరణాలతో , పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 3500 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 లకు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తులు తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం స్వర్ణగిరీశున్ని దివ్య విమాన రథోత్సవం భక్తుల గోవింద నామాల నడుమ ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చక స్వాములు వేద మంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని ఆర్చించి కర్పూర మంగళహారతులను సమర్పించగా శ్రీవారిని భక్తులు నయనానంద కరంగా దర్శించుకున్నారు. ఈరోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

# కొండగట్టు ఆంజనేయ స్వామిని దర్శించుకున్న మాజీ ఎంపీ



**మల్యాల. మే 19(మన వార్త ప్రతినిధి)**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని సోమవారం కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చిన ఆయనకు ఆలయ అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శన భాగ్యాన్ని కల్పించారు. అనంతరం ఆయనను వేద పండితులు ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను అందించారు. ఆయన వెంట చొప్పదండి మాజీ శాసనసభ్యులు సుంకే రవి శంకర్, జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ తుల ఉమా, మల్యాల మండల బిఆర్ఎస్ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# దళిత రత్న అవార్డు అందుకున్న పుల్లూరి కుమార్...



**హుజురాబాద్, మే 19(మనవార్త)**
జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామానికి చెందిన పుల్లూరి కుమార్ ను దళిత రత్న అవార్డు వరించింది. ఆయన జీవితం అనేక దళిత విప్లవోద్యమాలతో ముడిపడి ఉంది. గతంలో అనేక ఉద్యమాలలో పాల్గొని, మాదిగ వర్గీకరణ కోసం నిరంతరం అలుపెరుగని పోరాటం చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ ఇటుక రాజు మాదిగ, జాన్సు కనకరాజు మాదిగచేతుల మీదుగా సికింద్రాబాద్ సెంట్రల్ ఫంక్షన్ హాల్ లో దళిత రత్న అవార్డు ప్రదానం చేశారు.ఉద్యమాల హుజురాబాద్ గడ్డకు మరోసారి దక్కిన అరుదైన గౌరవం ఇది అని ఈ సందర్భంగా పలువురు అభిప్రాయపడ్డారు. దళిత రత్న అవార్డు గ్రహీత పుల్లూరికుమార్ మాట్లాడుతూ ఈ అవార్డు రావడం తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. దళితుల జనాభా పెరిగినందున రిజర్వేషన్ పెరుగుదలకు భవిష్యత్తులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చూపించిన మార్గంలో మరిన్ని పోరాటాలు చేసి విద్య ఉద్యోగ ఉపాధి రంగాలలో దళితుల కోసం నిరంతరం పోరాటం చేస్తానని తెలిపారు. తెలంగాణ మాదిగ హక్కుల దండోరా కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా ఉన్న కుమార్ కు ఈ అవార్డు వరించడం పట్ల గ్రామస్తులు, శ్రేయోభిలాషులు సంతోషం వ్యక్తం చేశారు.

# రోడ్లపై దాన్యం ఆరబోసి ప్రమాదాల కారణమైతే చర్యలు తప్పవు



**–సీఐ రామకృష్ణ గౌడ్...**

**జమ్మికుంట, మే 19( మన వార్త ప్రతినిధి):**
రోడ్లపై ధాన్యాన్ని అరబెట్టుకూడదని, రోడ్లపై ధాన్యాన్ని ఆరబోసి ప్రమాదాలకు కారణమైతే చర్యలు తప్పవని పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు. రైతులు పండించిన పంటను రోడ్లపై ధాన్యాన్ని ఆరబోస్తుండటంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. రైతులు వ్యవసాయ ఉత్పత్తులను ఆరబోయడానికి రోడ్లను వినియోగించుకుంటున్నారు.వరి ధాన్యం,మొక్కజొన్న పంటలను ఆరబోయడానికి సమీపంలోని రోడ్లను కల్లాలుగా వాడుకుంటున్నారు. ఉదయం ఆరబోసిన ధాన్యాన్ని సాయంత్రం కుప్పలు చేసి రాత్రిళు ్ళ అక్కడే ఉంచుతున్నారు. గుప్పలపై నల్లని కవ్రల్లు కప్పి వాటి చుట్టూ బండ రాళ్లు పెట్టుతున్నారు. రాత్రి సమయంలో ధాన్యం కుప్పలు గమనించకపోవడంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు.వాహనదారులకు ఇబ్బందులు లేకుండా వేరేచోట దాన్యం ఆరబోసుకోవాలన్నారు. ధాన్యం కుప్పల వద్ద ప్రమాదాలు జరిగితే చర్యలు తప్పవన్నారు. ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు రైతులు సహకరించాలని కోరారు.

# జమ్మికుంట తహాశీల్దార్ బదిలీ..

**జమ్మికుంట, మే 19( మన వార్త ప్రతినిధి):**
సాధారణ బదిలో భాగంగా తహసిల్దార్లను బదిలీ చేస్తున్నట్లు ఆదేశాల మేరకు జమ్మికుంట, వీణవంక, శంకరపట్నం తాసిల్దార్లను బదిలి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతీ సోమవారం ఉత్తర్వులను జారి చేశారు.సిద్దిపేట తహసిల్దార్ ఎన్ వెంకట్ రెడ్డి ని జమ్మికుంట కు,పెద్దపల్లి తహసిల్దార్ ఏ రజితను వీణవంక కు,సిద్దిపేట తహసిల్దార్ కే సురేఖను శంకరపట్నం కు బదిలీ చేస్తున్నట్లు ఉత్తర్వులో పేర్కొన్నారు.